తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# భక్తజనంతో నిండిన శక్తిక్షేత్రం

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 17 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనంతో నిండింది. కొండ దినాన్ని పురస్కరించుకొని వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విశేషంగా వచ్చిన యాత్రీకులకు ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

# ఇంట్లోకి దూసుకెళ్లిన టెంపో..

## ఇద్దరికి తీవ్రగాయాలు



శాంతిపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని గుండిశెట్టిపల్లిలో కుప్పం – పలమనేరు జాతీయ రహదారి పక్కనే గల ఓ ఇంట్లోకి టెంపో దూసుకెళ్లింది. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. తొలుత టెంపో అదుపు తప్పి విద్యుత్ స్థంభంను ఢీకొని సమీపంలోని జయరామప్ప ఇంట్లోకి దూసుకెళ్లింది. అయితే ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ నౌషాద్ (40), క్లీనర్ సద్దాం (42)లకు గాయాలయ్యాయి. గూడూరు నుంచి టెంపో కోయంబత్తూరు వెళ్తోందని తెలిసింది.

# అంగన్‌వాడీల పోరాటం.. ఆధిపత్యానికి ప్రభుత్వ ఆరాటం





అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, మరో పక్క ఆందోళనలు

కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

హక్కుల కోసం అంగన్‌వాడీ కార్యకర్తల నినదిస్తుంటే వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాల్సిన సర్కారు ఆధిపత్య ప్రదర్శనకు దిగింది. బలవంతంగా బాలబడులను ఏకంగా నాయకులను కూడా రంగంలోకి దింపి తాళాలు తీయిస్తున్నారు. ఇటు హక్కుల పోరాటం ..ఆటు అధిపత్య ఆరాటం కనిపిస్తుంది. అంగన్ వాడీల నిరవధిక దీక్షలు ,మరో వైపు కేంద్రాలను సచివాలయ ఉద్యోగులు శుక్రవారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలను నడుపుతున్నారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరితో వ్యవహరిస్తే ఇంత కంటే జగమొండిగా ఎదురిస్తామని అంగన్‌వాడీలు హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేపట్టన సమ్మె ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. చాలచాలనీ జీతాలు ఇవ్వడంతో కుటుంబ పోషణ కష్టమైందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట సిడిఓ కార్యాలయాలం ఎదుట కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని వందలాది మంది అంగన్‌వాడీ వర్కర్లు సమ్మె చేస్తున్నారు. జోరు వర్షంలో సైతం గొడుగులు చేత పట్టుకుని సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెలో కొనసాగుతామని వారు హెచ్చరించారు.

**అన్ని కేంద్రాలు పనిచేస్తున్నాయి :**

కోట మండలంలో అంగన్ వాడీ కార్యకర్తల వలన చిన్నారులు ఇబ్బందులు పడరాదని ప్రభుత్వం కేంద్రాలను నడిపించాలని ఆదేశాలు ఇవ్వడంతో మారెళ్ల భవాని కోట మండలంలోని 76 కేంద్రాలు నడిపిస్తున్నామని ,అందులో సచివాలయ పోలీసులు, విఆర్ఓలు, డిజిటల్ అసిస్టిట్‌లతో కేంద్రాలను నడిపిస్తున్నామని ఎక్కడ ఏలాంటి ఆటంకం ఏర్పడలేదన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు ఉపాధ్యాయులు, టిడిపి, జనసేన పార్టీల మద్దతు

వెంకటగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త


అంగన్వాడి కేంద్రాలకు ఎక్కడైతే తాళాలు పగలగొట్టారు అక్కడ అంతా మళ్ళీ తాళాలు వేస్తామని వివిధ పార్టీల నాయకులు హెచ్చరించారు. అంగన్‌వాడీలకు అండగా ఉంటామని తెలిపారు. అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. వెంకటగిరి ఐసిడిఎస్ ఆఫీసు వద్ద 6వ రోజు సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. గర్భవంతులు, బాలింతలు, పసిపిల్లలు మద్దతు తెలియజేసారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు ఉపాధ్యాయులు టిడిపి జనసేన పార్టీల వారు సంఘీభావాన్ని తెలియజేసారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు కె. ఉదయ్ కుమార్, ఎం. కుమారస్వామి, కె. ఆదినారాయణ, డి. జగదీశ్వరిలు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలను అమలు చేయమని కోరుతున్నట్లు తెలిపారు. టిడిపి జనసేన పార్టీల వారు శిభిరంలో కూర్చుని సంఘీభావాన్ని తెలియజేసారు. జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణయ్య, అనిల్, రవిశంకర్ చామండి రాధమ్మలు మాట్లాడుతూ టిడిపి జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు అవ్వబోయే ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని అన్నారు. అంగన్వాడీలకు సంఘీభావాన్ని తెలియజేసారు. టిడిపి నాయకులు గంగాధర్, సుధాకర్ మాజీ కౌన్సిలర్ చెంగారావు మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో మా నాయకుడు కోరుకొండ రామకృష్ణ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు ఎల్లవేళల టిడిపి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 270 మంది అంగన్‌వాడీ కార్మికులు, సిఐటియు కార్మికులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



అంగన్‌వాడి సిబ్బందికి మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు

# ఏనుగుల దాడులను నిరోధించాలి

## పటిష్టమైన కంచె ఏర్పాటుచేయాలి .. కలెక్టర్‌కు ప్రతిపక్ష నేత చంద్రబాబు లేఖ !!



కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో ఏనుగుల దాడుల నిరోధానికి చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షనేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఇప్పటికే పలుమార్లు ఏనుగుల దాడుల నిరోధానికి చర్యలు తీసుకోవాలని పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ప్రజలు ఏనుగుల బారిన పడకుండా చూడడంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ కారణంగా ఏనుగులు అడవులు వదిలి జనారణ్యాల్లో వస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలపై ఏనుగులు దాడులకు దిగుతున్నాయన్నారు. తరచూ పంటలు, ప్రజలపై ఏనుగుల దాడులు పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికే పలువురు ఏనుగుల దాడుల్లో మృతి చెందగా పలువురు క్షతగాత్రులుగా మారారన్నారు. ఈ నేపథ్యంలో కుప్పం నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను సంపూర్ణంగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సరిహద్దు అటవీ గ్రామాల్లో లోతైన కందకాలు (ట్రెంచ్), ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. శనివారం ఏనుగుల దాడిలో గాయపడ్డ ఆవులప్పకు ప్రభుత్వం తరపున సాయం అందించాలని లేఖలో పేర్కొన్నారు.

# రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

## - మంత్రి రోజా



రోడ్డు, డ్రైనే జీపనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి రోజా

నగరి (పుత్తూరు), డిసెంబరు 17 ప్రభాతవార్త:

రెండు దశాబ్దాలుగా మున్సిపల్ పరిధి ఇందిరానగర్ పల్లం అనే ప్రాంతంలో నివశించే వారు ఎదుర్కొన్న డ్రైనేజీ, సిమెంటు రోడ్డు సమస్యకు పరిష్కారం లభించింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈప్రాంతంలో అధికంగా నివశించే మైనారిటీ మహిళలు మంత్రి దృష్టికి తమ సమస్యను తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ రోడ్డు కావాలంటూ ఏళ్ళ తరబడి పోరాడుతున్నామన్నారు. ఈ ప్రాంతానికి విచ్చేసి పరిశీలించే నాయకులు, అధికారులు పల్లపు ప్రాంతం కనుక రోడ్డు, కాలువ వేయడానికి కుదరదంటూ వెళ్లిపోయే వారని మంత్రికి విన్నవించుకున్నారు. ఇళ్ళ నుంచి వెలువడే మురుగునీరు ఎక్కడ వదలాలో తెలియక ఖాళీ స్థలాలపై వదిలేయాల్సి వస్తోందన్నారు. వర్షం వచ్చే సమయంలో నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నామన్నారు. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసే మంత్రి రోజా ఈ ప్రాంతంలో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక పథక రచన చేశారు. గడప గడపకు నిధులు రూ.20 లక్షలు మంజూరు చేసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం మొదలు పెట్టారు. ఆదివారం ఈ ప్రాంతంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులను ప్రారంభించి తమ సమస్యలకు పరిష్కారం చూపిన మంత్రికి స్థానిక మైనారిటీలు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు భారతి, రమేష్, బీడీ భాస్కర్, భూపాలన్, మోహన్‌రాజు, ఇంద్రయ్య, కో–ఆప్షన్ సభ్యులు హమీద్, ఆనందకుమార్, ఎల్లప్పరెడ్డి, నాయకులు ఏ.ఆర్.జైలావుద్దీన్, సంసుబాయ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మోదీకి, రాష్ట్రంలో జగన్‌రెడ్డికి ఇంటికి సమయం ఆసన్నమైంది

## ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు విమర్శ -శ్రీకాళహస్తిలో ఎర్రజెండా రెపరెపలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కదలిన కార్మిక వర్గాన్ని చూస్తే కేంద్రంలో మోడీకి, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డికి త్వరలోనే మూడిందని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు విమర్శించారు. ఆదివారం శ్రీకాళహస్తిలో ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రధమ మహాసభలు ప్రారంభమయ్యాయి. స్థానిక పంచాయతీరాజ్ అతిధిగృహం నుంచి ఎర్రజెండాలతో నినాదాలు చేస్తూ డప్పులు వాయిద్యాలతో ర్యాలీ ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం బహిరంగసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధులుగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరనాధ్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళీ, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డిలు విచ్చేశారు. ఈసందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐటియుసి ఒక్కటే అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వాలకు రోజులు దగ్గరపడ్డాయని కార్మిక వ్యతిరేఖ విధానాలపై పెద్దఎత్తున పోరాటాలు జరుగుతునానయని బ్రిటీష్ కాలం నుంచి పోరాటి సాధించుకున్న కార్మిక చట్టాన్ని కేంద్రంలో నరేంద్రమోడీ నాలుగు కార్మిక కోర్టులు తీసుకువచ్చి కార్మికులను కట్టబానిసలు చేసే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరనాధ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేఖ పాలక కొనసాగిస్తున్నారని పోరాడే వారి స్వేచ్ఛను హరిస్తున్నారని రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మె పెద్ద ఎత్తున జరుగుతుంటే సచివాలయ ఉద్యోగులను పెట్టి చేర్పడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అధ్యక్షత వహించగా నాయకులు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రామానాయుడు, ఏఐటియుసి తిరుపతి జిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళీ, నాయకులు ఎన్‌డి.రవి. సిహెచ్.శివకుమార్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య, వైఎస్. మణి, శ్రీరాములు, శివ, కె.వై.రాజా, చాముండేశ్వరి, హేమావతి, జయమణి, గోపి, శివ, పురుషోత్తంరెడ్డి, కత్తిరవి, శశికుమార్, నాగేంద్ర, జాన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## -కలెక్టర్ వెంకట రమణారెడ్డి



తిరుపతిరూరల్, డిసెంబర్17 ప్రభాతవార్త:

ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలను ప్రకారమే మనం విధులు నిర్వర్తించాలని, పెండింగ్‌లో వున్న ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఆర్ ఓలను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో తిరుపతి జిల్లాలోని నియోజకవర్గ ఆర్ ఓ లతో, పోలీసు అధికారులతో సమావేశమై ఎస్ఆర్–2024, ఎన్నికల కమిషన్ సూచిస్తున్నట్లు ఆదేశాలపై కలెక్టర్ పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ–2024 మేరకు అన్ని క్లెయిమ్స్ త్వరగా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రింట్ అందిన ఎపిక్ కార్డులు పోస్టల్ డిపార్టుమెంట్ ద్వారా మాత్రమే పంపిణి చేయాలన్నారు. రానున్న సాధరణ ఎన్నికలకు సంబంధించి ముందుగానే వల్నరబుల్ ప్రాంతాలు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావు జరిగేందుకు సెక్టార్ అధికారులు నియమించడం, కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సంస్థల ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్‌ల జాబితా సిద్దం చేయాలన్నారు. సమీక్షలో నగర కమిషనర్ హరిత, అడిషనల్ ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిశోర్, ఆర్డీఓలు నిషాంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి, శ్రీనివాసులు, నగరపాలక డి.సి. చంద్రమౌళీశ్వరరెడ్డి, ఏఇ ఆర్వోలు, మునిసిఫల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# పరమపావనం గోదాదేవి తిరుప్పావై పారాయణం





తిరుమల, డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:

గోవిందుని ఆలయంలో సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు ప్రారంభమయ్యాయి. పెద్దజీయంగారి మఠంలో, ఆస్థానమండపంలో తిరుప్పావై పాశురాలు పారాయణం చేపట్టారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి ,జీయంగార్లు పాల్గొన్నారు.

# జిల్లాలో నేడు, రేపు గవర్నర్ పర్యటన

## -కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, డిసెంబర్17 ప్రభాతవార్త:

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకట రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమ, మంగళవారాలలో గవర్నర్ పర్యటించనున్నారని తెలిపారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గవర్నర్ పర్యటనపై శ్రీపద్మావతి మహిళా వర్శిటీ వి.సి. భారతి, నగరపాలక కమిషనర్ హరిత, జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ ఈనెల 18న సోమవారం ఉదయం 10:30గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, తిరుపతి శ్రీపద్మావతి అతిధి గృహంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని, మధ్యాహ్నం 3గంటలకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొనున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ శాఖలు,, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఆడిటోరియంలో అవసరమైన బ్యాక్‌డ్రాప్, పి ఎ సిస్టం వంటి ఏర్పాట్లు జాగ్రత్తగా చూడాలని సూచించారు. అనంతరం తిరుమల చేరుకుని రాత్రికి అక్కడే బస చేయనున్నారని తెలిపారు. ఈనెల 19న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారని తెలిపారు. సాయంత్రం 4:30గంటలకు రేణిగుంట రైల్వే స్టేషన్ చెరుకుని ధురంతో ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు వెళ్ళనున్నారని తెలిపారు.

# జిల్లాకు మరో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార వాహనం

## - జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి



చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడానికి జిల్లాకు మరో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార వాహనం కేటాయించడం జరిగిందని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణలో కొత్తగా వచ్చిన ప్రచార వాహనంను ఆదివారం జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఇఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయడానికి నియోజకవర్గానికి ఒక వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనం కేటాయించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారన్నారు. ఈ మేరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జిల్లాలో ఆరు వాహనాలతో ప్రారంభించామని, ప్రస్తుతం మరొక ప్రచార వాహనం రావడంతో ఈ వాహనానికి షెడ్యూల్ ఖరారు చేసి ఆ మేరకు ప్రచార వాహనంను క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడానికి వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌సి జిల్లా కో–ఆర్డినేటర్ షణ్ముగరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులు

గంగవరం, డిసెంబరు 17, ప్రభాతవార్త :

ఓ వివాహితను అత్యాచారం చేసి, హత్య చేసిన పరారైన ఘటనలో గంగవరం పోలీసులు 24 గంటల్లోనే కేసును చేదించారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ కృష్ణమోహన్ వెల్లడించిన వివరాల మేరకు.. ఈ నెల 15న ఉదయం మండలంలోని సాయినగర్‌లోని కెనరాబ్యాంక్ వెనక ప్రదేశంలో విరామ ఉపాధ్యాయుడు ఎవి వెంకటరమణ నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న నిర్మాణ ఆవరణలో ఎవరో గుర్తుతెలియని మహిళ హత్యకు గురైనట్లు సమాచారం అందడంతో వెంటనే ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో సిఐ కృష్ణమోహన్ సూచనల మేరకు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, ఐడి పార్టీ సిబ్బందితో కలిసి కేసును దర్యాప్తు చేయగా మండలంలోని దండపల్లె క్రాస్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న మేస్త్రీ మంజునాథ్(40)అనే వ్యక్తిని ఆదుపులోనికి తీసుకొని విచారించగా పలమనేరు రూరల్ మండలం కాలువపల్లెకు చెందిన నాగప్ప కుమారుడు మంజునాథ్ మేస్త్రీ పనులు చేసేవాడని, ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా పాత గుంతకల్ పట్టణానికి చెందిన లక్ష్మీ(57)అనే మహిళ గత పది సంవత్సరాలుగా పలమనేరు పట్టణం, గంగవరం పరిసర ప్రాంతాల్లో చిత్తు కాగితాలు, ప్లాస్టిక్, బాటిళ్లు, కవర్లు ఎరుకుంటూ గుండుబావి సమీపంలోని జాకీర్‌బాషాకు చెందిన గుజిరీ దుకాణం నందు అమ్ముకుంటు అక్కడే నివాసం ఉంటున్న లక్ష్మీతో గత నెల రోజులుగా పరిచయం ఏర్పర్చుకొని ఇద్దరు కలిసి మేస్త్రీ పనులకు వెళ్ళేవారని, ఈ క్రమంలో ఎలాగైనా లక్ష్మీని అనుభవించి తన కోరిక తీర్చుకోవాలనే కామ వాంచతో ఈ నెల 14న రాత్రి ఆమె ఉంటున్న నివాసం వద్దకు వెళ్ళి తాను నూతనంగా గృహ నిర్మాణ పనులను చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాని, ఆ నిర్మాణ పనులను చూడడానికి రావాలని లక్ష్మీని నమ్మించి తన వెంట తీసుకెళ్ళి రాత్రి సమయంలో నిర్మానుష ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిలోనికి తీసుకెళ్ళి బలవంతంగా ఆమె గుడ్డలను చించి, అత్యాచారం చేశానని, జరిగిన విషయం ఎక్కడ భయట పెడుతుందోననే భయంతో ఆమెను అక్కడే ఉన్న కొయ్యతో కొట్టి హత్య చేసి పక్కనే ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములోనికి వెళ్ళకిలా పడేసి మేస్త్రీ మంజునాథ్ అక్కడ నుండి పరారైనట్లు ఆయన పేర్కొన్నారు. హత్య జరిగిన 24 గంటల్లోనే కేసును చేదించిన సిఐ, ఎస్ఐ, ఐడీ పార్టీ సబ్బందిని డిఎస్పీ అభినందించారు.



నిందితుని అరెస్టు చూపుతున్న సిఐ,ఎస్ఐ

# పెన్షనర్ల భవనం స్థలకేటాయింపుకై చర్యలు తీసుకుంటాం

## - చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప

కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో పెన్షనర్ల భవన నిర్మాణం కోసం స్థల కేటాయింపుపై తగు చర్యలు తీసుకుని స్థలం కేటాయిస్తామని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పం ఎన్జీఓ భవనంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వం పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలిచిందని మరోమారు వైకాపా ప్రభుత్వంకు పెన్షనర్లు మద్దతు పలకాలని కోరారు. కుప్పంలో పెన్షనర్ల భవన నిర్మాణంకు సంఘ అధ్యక్షుడు పిజి సెల్వం తమ



దృష్టికి తెచ్చారని భవన నిర్మాణంకై తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు పదె ్నండుమందిని ఘనంగా సత్కరించారు.

కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పిజి సెల్వం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ భరత్ ఆర్థికసాయం

కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని పిబినత్తంకు చెందిన ప్రవీణ్, పైపాళ్యంకు చెందిన అభిషేక్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. వీరి మృతి పట్ల నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ బాధిత కుటుంబాలకు చెరో పదివేల వంతున ఆర్థికసాయం అందించారు. అలాగే ఆశ కార్యకర్త చైతన్య, నారాయణపురం పాపన్న కుటుంబాలకు సైతం పదివేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిచే వానగుట్టపల్లిలో ఉచిత వైద్యశిబిరం

కుప్పంరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త




మండలంలోని వానగుట్టపల్లిలో బిఆర్‌డి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, శాంతి దంత వైద్యశాల అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్‌డి ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు అధ్వర్యంలో సుమారు 120మందికి బిపి, చక్కెర, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దేవేంద్ర, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 45మంది ఎంపిక

కుప్పంరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో కుప్పం బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. సుమారు వందమందికి కంటి పరీక్షలు జరిపి వారిలో 45మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైద్య బృందం శివప్రకాష్, రాహుల్, ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

## ఖురాన్ కంఠస్థ పోటీల్లో సెమీ ఫైనల్‌కు చిత్తూరు విద్యార్థులు

చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి ఖురాన్ కంఠస్త పోటీల్లో చిత్తూరుకు చెందిన ముగ్గురు అమ్మాయిలు సెమీ ఫైనల్స్‌కు చేరారు. చిత్తూరు గంగనపల్లి ఆరిఫియా మసీదులో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ రాష్ట్ర నిర్వాహకులు హాఫీజ్ ఆమీన్ ఉమ్రి, అసరుద్దీన్ సాబిలిల పర్యవేక్షణలో 3-12 సంతవ్సరాల పిల్లల పోటీల్లో చిత్తూరు నుండి ముగ్గురు విద్యార్థులు అఫ్రిన్, అబిద్, ఆఫ్షాన్ క్వాటర్ ఫైనల్స్‌లో విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరారు. 2024 ఫిబ్రవరి 11వ తేదీ విజయవాడలో జరిగే సెమీఫైనల్, ఫైనల్ పోటీల్లో వీరు ఖురాన్ కంఠస్త పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఖాజీ కమాలుల్లా జహురి, ఆంజుమాన్ సభ్యులు అబ్దుల్ ఘనీ, రషీద్, వక్ఫ్‌బోర్డు వైస్ ఛైర్మన్ గఫార్‌ఖాన్, కో-అప్షన్ సభ్యుడు అన్ను, న్యాయవాది అజీజ్, మస్తాన్, అల్తాఫ్, షకీల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలసిన రెస్కోఛైర్మన్

కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



రాష్ట్ర అటవీ, విద్యుత్, గనుల శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆదివారం కుప్పం రెస్కోఛైర్మన్ జిఎస్ సెంధిల్‌కుమార్ మర్యాద పూర్వక ంగా కలిశారు. తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డిని ఆయన స్వగృహంలో కలసిన రెస్కోఛైర్మన్ తన జన్మదినం సందర్భంగా మంత్రి ఆశీర్వాదం పొందారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్‌కు స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుప్పంలో పార్టీ స్థితిగతులపై మంత్రి ఆరా తీశారు.

## యువగళం పాదయాత్ర విజయవంతంపై దేశం మైనార్టీ నేతల ప్రార్థనలు

కుప్పంరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడం పట్ల ఆదివారం లక్ష్మీపురం మసీదులో తెదేపా మైనార్టీ నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈఏడాది జనవరి 27న కుప్పంలో మొదలైన పాదయాత్ర విజయనగరం సరిహద్దుల్లో ఈనెల 20న ముగియనుందన్నారు. యువగళం ముగింపు బహిరంగసభకు కుప్పం నుంచి మైనార్టీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, నేతలు సర్దార్ బాషా, అన్సర్, ఇస్మాయిల్, జాలు, ఖాసీం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వరసిద్దుని దర్శించుకున్న కాకినాడ ఎమ్మెల్యే

కాణిపాకం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీమంత్రి, కాకినాడ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ హరిమాధవరెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు త్రోపుడు బండ్లు వితరణ

చిత్తూరురూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు గురుజాల చెన్నకేశవనాయుడు ఆదివారం 20 మంది చిరు వ్యాపారులకు త్రోపుడు, టిఫిన్ బండ్లను వితరణ చేశారు. కొంగారెడ్డిపల్లి లక్ష్మీనగర్ కాలనీలోని జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, జిజెఎం ఛారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు గురుజాల చెన్నకేశవనాయుడులు 4 లక్షల రూపాయల విలువైన 20 తోపుడు బండ్లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సిఎంటి త్యాగరాజులు, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ సిఎం విజయ, హేమాద్రినాయుడు, శశికర్‌బాబు, మోహన్‌రాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గాండ్ల ఐక్యత

- చిత్తూరులో ఆర్.భూపేష్ ఆధ్వర్యంలో ర్యాలీ

చిత్తూరురూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



గాండ్ల కులస్తులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా వుండి సమస్యపై పోరాటం చేయాలని గాండ్ల సంఘ నాయకులు ఆర్.భూపేష్ పిలుపునిచ్చారు. చిత్తూరులో ఆదివారం అఖిల గాండ్ల కులస్తుల సంక్షేమ సంఘం, గాండ్ల సంఘ నాయకుడు ఆర్.భూపేష్ ఆధ్వర్యంలో గాండ్ల కులస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం నాగయ్య కళాక్షేత్రంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాండ్ల నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని గాండ్ల కులస్తులు పార్టీలకు అతీతంగా కుల సంక్షేమం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు.

## 20న పుత్తూరులో జాబ్ మేళా

చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎం.గుణశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంను మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభిస్తారని, ఈ జాబ్ మేళాకు 23 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు హాజరు అవుతారన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువత టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, బిఫార్మసీ, ఎం.ఫార్మసీ, నర్సింగ్, ఎదైనా డిగ్రీ, బిటెక్, పిజి చదివిన 18-40 సంవత్సరాల మధ్య వయస్సు అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత జెరాక్స్ పత్రాలతో పాటు ఆధార్, రెండు కాపీల ఫోటోలు తీసుకురావాలన్నారు. వివరాలకు 63009 54441, 63043 30520 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అయోధ్య కరసేవకులకు సన్మానం

కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కోటలో అయోధ్య కరసేవకులకు మండల భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్వర్యంలో ఆదివారం అధ్యక్షులు డాక్టర్, సారంగం రమేష్‌బాబు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ 1989,91 సంవత్సరంలో అయోధ్య ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కుటుంబాలను వదిలి ఆఉద్యమంలో కోట మండల నాయకులు జిల్లా సంఘ చాలక్ పేర్నాటి ఆనందరెడ్డి, చేవూరి చేవూరి శ్రీనివాసులు, తూపిలిరామచంద్రారెడ్డిలు పాల్గొన్నారని చెప్పారు. ఆ మేరకు వారిని తిరుపతి భాజపా అధ్యక్షులు బి.భైరప్ప సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసి జిల్లా ప్రధాన కార్యదర్శి, పోసిన శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాధవాసు, యువమోర్చాఅధ్యక్షులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కర్లపూడిలో నగదు పంపిణీ

కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



కోట మండలం కర్లపూడి గ్రామంలో ఆదివారం సర్పంచ్ సన్నారెడ్డి రాజలక్ష్మీ, సిద్దవరం మాజీ సొసైటి చైర్మెన్, సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి చేతుల మీదగా తుఫాను బాధితులకు నగదును పంపిణీ చేశారు. తుఫానుకారణంగా నష్ట పోయిన వర బాధితులకు ప్రభుత్వం నగదను మంజారు చేసిందన్నారు. ఈక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన నగదను వారిసర్వే ప్రకారం ఇవ్వడం జరిగిని రాఘవరెడ్డి పేర్కొన్నారు. తమ గ్రామానికి ఇంత వరకు అధికారులు ఇంకా ఏవరురాలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## జడ్చర్ల ఎమ్మెల్యేని కలిసిన ప్రముఖులు

నాయుడుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదివారం కోటకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను నాయుడుపేట మండలానికి చెందిన ప్రముఖులు జలదంకి మధుసూదన్‌రెడ్డి, తంబిరెడ్డి మోహన్‌రెడ్డి, జలదంకి బాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలిచిన అనిరుధ్‌రెడ్డి తొలిసారి తన అమ్మమ్మ గ్రామమైన కోటకు విచ్చేయడంతో సందడి వాతావరణం నెలకొంది.

# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

గూడూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జాతీయ ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని డాక్టర్ సిఆర్ రెడ్డి ప్రభుత్వ పెన్షనర్ల భవన్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ అధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సి. జనార్ధన్ రెడ్డి డాక్టర్ బ్రహ్మయ్యలు పాల్గొని పెన్షనర్ల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర పంచాయితీరాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘ గౌరవ అధ్యక్షుడు రిటైర్డ్ ఇంజనీర్ షేక్ రియాజ్ అహ్మద్



మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా తమకు రావలసిన డిఎ బకాయిలను వెంటనే చెల్లించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం 19 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ సెక్రటరీ ఎం. మోహన్, గౌరవాధ్యక్షుడు జి. సుబ్రమణ్యం, సహ అధ్యక్షులు ఏ. భాస్కరరావు, కోశాధికారి ఎన్‌వి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు బి దేవిడ్ జయకుమార్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ బి. శ్రీనివాసులు , కెనరా బ్యాంక్ మేనేజర్ బి. గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి ఇల్లు దగ్ధం

చిల్లకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని వడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన చల్లా భాస్కర్ కుటుంబ సభ్యులు శనివారం రాత్రి నిద్రిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలో నాలుగు పక్కల చలరేగడంతో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటికి పరుగుతుల పెట్టారు. ఇంట్లో ఉన్న బట్టలు, టివి, ఫ్రిడ్జి, విద్యార్థుల సర్టిఫికెట్లు, పొలాలకు సంబంధించిన డాక్యుమెంట్లు మరి కొంత నగదు అగ్నికి ఆహుతి అయింది. దీంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో ప్రాణాపాయ నుంచి బయటపడ్డారు. సుమారుగా 5 లక్షల వరకు నష్ట ఉంటుందని వారు తెలిపారు. ఈ విషయాన్ని అగ్ని మాపక అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారం అందించారు.

## కోట ఎస్సైగాగా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



కోట కు నూతన ఎస్ఐగా బి.నాగబాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి విఆర్‌లో ఉంటూ బదిలీపై ఇక్కడ నియమితలయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పుల్లారావు గూడూరు ఒన్‌టౌన్‌కు బదిలీయ్యారు. నాగబాబు సిబ్బందితో సమావేశమై మండల పరిస్దితులను తెలుసుకున్నారు. మండల ప్రజల సహకారంతో సిబ్బంది సమన్వయంతో మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాన్నారు.

## నేడు గ్రీవెన్స్‌డే రద్దు

చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంను ఈ వారం రద్దు చేసినట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవ్వరు సమస్యలపై అర్జీలు తీసుకొని సోమవారం కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

## ఆశ కార్యకర్త అంత్యక్రియలకు చంద్రబాబు తరపున ఆర్థికసాయం

కుప్పంరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



బేవనపల్లికి చెందిన ఆశ కార్యకర్త చైతన్య మృతిచెందిన నేపథ్యంలో ఆమె అ ంత్యక్రి యలకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తరపున తెదేపా నేతలు పదివేల రూపాయల ఆర్థికసాయంను అందించారు. ఈసందర్భంగా మున్సిపల్ కోర్ కమిటీ సభ్యుడు కె.కన్నన్ మాట్లాడుతూ మృతురాలి కుటుంబంకు పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో దేశం నేతలు రవి, మాణిక్యం, డా॥ వెంకటేష్, హరి, సుబ్రమణ్యం, రమేష్, రాజేష్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిపై పోలీసుల దాడి.. పోలీసుల అదుపులో వైకాపా నేత..?

వి.కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

వి.కోట పట్టణంలోని ఓ లాడ్జీపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఇక్కడ వ్యభిచారం జరుగుతోందనే సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించగా ఓ వైకాపా నేత, ఓ యువతి పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం. కాగా గత కొంత నెలలుగా ఈ లాడ్జిలో విచ్చలవిడిగా వ్యభిచారం జరుగుతోందని లాడ్జీ నిర్వాహకుడు యువతుల బలహీనతలను లక్ష్యంగా చేసుకుని ఈ కూపీలో దింపుతున్నట్లు సమాచారం. వి.కోట పట్టణంలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మరి పోలీసులు కేసు నమోదు చేస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంతో తెలుగుమహిళల పూజలు


కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో ఆదివారం స్థానిక లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయంలో తెలుగుమహిళ అధ్యక్షురాలు అనసూయ అధ్వర్యంలో తెలుగు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయం వెలుపల టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 27న ఇదే శ్రీవరదరాజస్వామి ఆలయంలో పూజల అనంతరం యువనేత నారా లోకేష్ సుదీర్ఘ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. పాదయాత్రను విజయవంతంగా మూడువేల కి.మీ.లకు పైగా చేపట్టడం అన్నివర్గాలు లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారన్నారు. పాదయాత్రను అడ్డుకోవాలని అడ్డంకులను పాలకులు సృష్టించినా లోకేష్ ప్రజల ఆశీర్వాదంతో ముందుకుసాగారన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవి, తెలుగుమహిళ నేతలు చంద్రకళ, శారదమ్మ, తిరుమగళ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళాకారుల సమస్యలను రాం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా

## చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి మాడ జానకిరామయ్య

వెంకటగిరి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వైసిపి జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి జనరల్ సెక్రటరీ మాడ జానకిరామయ్య తెలిపారు. చేనేత విభాగం నందు మాడా జానకిరామయ్యను నియమించినందుకు చేనేత వర్గాలకు చెందిన పలువురు శుభాకాంక్షలు



తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాపై ప్రేమతో అభిమానంతో ఈ పదవిలో నన్ను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాతలకు అందుబాటులో ఎరువులు

-పిఎసిఎస్ ఛైర్మన్ మణిబాబు



తొట్టంబేడు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని అన్నదాతలకు తంగేళ్ళపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ప్రస్తుత సీజన్‌కు కావాల్సిన సీజన్‌కు ఎరువులను అందుబాటులో ఉన్నాయని సంఘ ఛైర్మన్ పోతుగుంట. మణిబాబునాయుడు, సిఈవో చిరంజీవిరెడ్డిలు సంయుక్తంగా తెలిపారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ యూరియా 45కిలోల బస్తా రూ.266లు, డిఎపి ఆర్గాన్ 50కిలోలు రూ.850లు, 1025 50కిలోల బస్తా రూ.1,470లు, 2020 50కిలోల బస్తా 1,350లు, ఎంటపి 50కిలోల బస్తా రూ.1,700,16-20-0-13 50 కిలోలు రూ.1300, సూపర్ ఎస్ఎస్‌పి రూ.50కిలోలు రూ.600లు, 15:15:15 50కిలోల బస్తా రూ.1500లు, నానోయూరియా అర్థలీటరు రూ.215లు, సిఎఎన్ 50 కిలోల బస్తా రూ.1080లు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా రామచంద్రాపురం గ్రామంలో పిఎసిఎస్ పరిధిలో పెట్రోలు బంకును ఏర్పాటు చేస్తున్నామని ఇది కూడా త్వరలోనే భూమిపూజ చేయనున్నామన్నారు. ఇక కొత్త భవనం నిర్మాణం కోసం రూ.60లక్షలు మంజూరుతో పాటు జన ఔషదకేంద్రం ఈనెలలోనే ప్రారంభించనున్నామన్నారు. అంతేకాకుండా అన్నదాతలకు దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాలు ఇస్తున్నామని బంగారు రుణాలును ఇప్పటి వరకు రూ.16.50కోట్లు ఇచ్చామన్నారు. అన్నదాతలు పిఎసిఎస్‌లో ఇచ్చే రుణాల ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసుకోవచ్చున్నారు. మార్కెట్ పరిధిలో దొరికే ఎరువులు ఇక్కడి నుంచే కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ మణిబాబునాయుడు కోరారు.

## దేశ ప్రజల అభివృద్ధికోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్రం

-రాష్ట్ర కార్యదర్శి కోలా



తొట్టంబేడు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

దేశ ప్రజల అభివృద్ధి కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర అని కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్రలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని పిల్లమేడు గ్రామం, రామలింగాపురం, సుబ్బానాయుడుకండ్రిగ గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. సీందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నిరుపేద కుటుంబంలోజన్మించి చిన్నతనం నుంచే అనేకరకాల కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. అందుకే దేశంలోని అట్టడుగు వర్గాల వారి అభివృద్ధి మరియు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామ స్థాయి వరకు నరేంద్రమోడీ అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వాటిలో జన్‌ధన్, ఆయుష్మాన్‌భారత్, పిఎం.కిసాన్, మహిళల పొదుపు, పనికి ఆహార పథకాలు, ప్రవేశపెట్టి నిరుపేదలకు చక్కటి బాట వేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటిగోపాల్, మండల అధ్యక్షులు నాగరాజు, వేదాంకృష్ణయ్య ప్రధాన కార్యదర్శిలు నాగరాజు, సత్యనారాయణ, మునిరాజ, కుప్పాప్రసాద్, ధర్మయ్య, కన్నావెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, లబ్దిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధులా..చెరువులా..

-జనసేన ఇన్‌చార్జి వినుత కోట

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), డిసెంబర్ 17 ప్రభాతవార్త



జనసేన విజయయాత్రలో భాగంగా 'ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్' కార్యక్రమంలో భాగంగా 18వ రోజు నియోకవర్గంలో జనసేన ఇన్‌చార్జి వినుత కోట ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పేడు మండలంలోని అముదూరు పంచయాతీలోని అముదూరు, అముదూరు హరిజనవాడ, మల్లంపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మేనిఫేస్టోను ప్రజలకు వివరించారు. మరియు ప్రజలకు వైసిపి ప్రభుత్వం మరియు స్థానిక ఎంఎల్ఏ బియ్యపు మధురెడ్డిచేస్తున్న అవినీతి అక్రమాలను, దోపిడీలను వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలన్నారు. గ్రామంలో అత్యవసర సమస్యలను ప్రజలు, మహిళలు వినుత కోట దృష్టికి తెచ్చారు. గ్రామంకు ఆనుకుని ఉన్న చెరువు నుంచి ఊట నీరు లీకేజీ అవుతూ గ్రామంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయని దీంతో గ్రామస్తులు ఎలా నడవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 నుంచి 6నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏర్పేడు మండల ఉపాధ్యక్షుడు చిట్టేటి వినోద్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణయాదవ్, నితీష్‌కుమార్, భాను, గురు ప్రసాద్, రాఘవయ్య, కావలిశివకుమార్, తోటగణేష్, రవికుమార్‌రెడ్డి లక్ష్మి, శారద, పేట చంద్ర, గురవయ్య, చిరంజీవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు ఎపిటిఎఫ్ మద్దతు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లుకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయపరమైన సమ్మెకు తాము సంఘీభావం తెలుపుతున్నామని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ గౌరవాధ్యక్షులు వెంకటాద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండ్‌లో పోటీలల్లో విజయం సాధించిన విద్యార్థులు

తిరుపతి మహిళావర్సిటీ డిసెంబర్ 17 ప్రభాతవార్త



తిరుపతిలోని ఇంటర్ స్కూల్‌లో తైక్వాండ్ పోటీల్లో విద్యార్థులు అన్ని విభాగాల్లో విజయం సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. అందులో ఆక్సిఫర్డ్ విద్యార్థులు సత్తా చాట 'తమ ప్రతిభను చూపించారు. ఇందులో 13 బంగారు పతకాలను 8 వెండి పతకాలను సొంత చేసుకున్నారు. ఈ పోటీల్లో డా.బిఆర్ అంబేద్కర్ స్పోర్ట్స్ ఛాంపెక్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గౌతమి విద్యార్థులను అభినందించారు.

## ఏర్పేడులో ఆటల పోటీలు

తిరుపతి మహిళావర్సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఏర్పేడులోని డేవిడ్ రిష్ ఆసుపత్రిలో ఆదివారం బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలు డా. పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ లిట్ ట్రస్ట్ గత 10 సంవత్సరాల నుంచి క్రీడా పోటలను నిర్వహిస్తు తమ వంత సహాయ సహకారాలను అందచేయడం అభినందనీయమన్నారు. ఏన్నో ప్రజా ప్రయోజన సేవ కార్యక్రమాలను ఎంతో చక్కగా అమలు చేస్తూ ముందుకు పోతున్నారని ఆనంద్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేష్, సుధాకర్, రామచంద్రయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు

జనసేన ఆత్మీయ సమావేశంలో జిల్లా అధ్యక్షుల డా.పసుపులేటి హరి ప్రసాద్

తిరుపతి టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



జగన్ మోహన్ రెడ్డి డబ్బుతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరి ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం ఎంఆర్ పల్లిలో జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవి కోసం ప్రజలను బలి ఇచ్చావారు ఎప్పటికి రాజు కాలేరన్నారు. వైకాపా నాయకులు ప్రభుత్వ వ్యవస్థలను నిర్వర్యం చేసి ప్రవేటు వ్యక్తులకు పెత్తనం ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రాజరికంలో రాజ్య పాలన ఎలా ఉందో రాజు మరో వేషంలో వెళ్లి తెలుసుకొంటే ఎంత మంది ఏమనుకొంటున్నారో ఆయన కు తెలుస్తుందన్నారు. కానీ వైకాపా పాలనలో ప్రశ్నించే వారిపై కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క అవకాశం అంటే అందరు మంచి పాలన సాగిస్తారని ఆనుకున్నారని వందరి ప్రజలు నమ్మి ఓటు వేశారన్నారు. తీరా అధికారంలో రావడంతో ప్రజలు ను నిలువునా ముంచేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆనంద్, స్వామినాథన్, నగర ఉపాధ్యక్షులు పార్థు, ఆంజినేయులు ఆల సుబ్రమణ్యం, గాంధీ, రాయల్ , కిరణ్‌కుమార్, మనోజ్‌కుమార్ , మోహిత్ గౌస్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్

## నా రుణం నాకు ఇప్పించండి

స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు నవనీతమ్మ ఫిర్యాదు

వరదయ్యపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఇందిరానగర్ గ్రామ పంచాయితీలోని పద్మావతి పురం నందు వెలుగు స్వయం సహాయక బృందం నాగలక్ష్మి అనే పేరున సంఘ సభ్యురాలు గాను, రెండవ లీడ్‌గాను నవనీతమ్మ ఉంటుంది. ఒకటవ ఇందిరానగర్ గ్రామ సమాఖ్య విఓఏ సంఘ మిత్రగా మునీశ్వరి బాధ్యతలు నిర్వహిస్తుండేది. మునీశ్వరి బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో బ్యాంకులో ఎస్ఎస్జీలు లోన్లు తీసుకుని బకాయిలు పడి ఉన్న జగనన్న ప్రభుత్వం రుణమాఫీ క్రింద విడతల వారీగా 64269 రూపాయలను సంఘ అకౌంటుకు జమ చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా తన అకౌంట్‌కు జమ కాలేదని, వరదయ్యపాలెం ఎస్బిఐ అకౌంట్ నెంబర్ 11296524355 నుండి నిబంధనలకు విరుద్ధంగా 64000 రూపాయిలు డ్రా చేసి నా అకౌంట్‌కు జమ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 40 వేల రూపాయిలు తన దగ్గర నుండి తీసుకుని స్వాహా చేసినట్లు ఆమె తెలిపారు. నా నుండి తీసుకుని 40 వేల రూపాయిలను నాకు చెల్లించలేదని ఆమె ఆవేదన చెందారు. ఇది జరుగుతున్న సమయంలో మునేశ్వరి డ్యూటీ సమయంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్‌కు గురైంది. రికార్డులను అప్పగించకుండా తన వద్దనే ఉంచుకుని అక్రమాలకు పాల్పడిందని ఆమె తెలిపింది. వైఎస్ఆర్ ఆసరా కింద విడతల వారీగా లోను బకాయిలను ప్రభుత్వం జమ చేసిన, తనకు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెట్టారని తెలిపింది. ఇదే విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా సెప్టెంబర్ 5వ తేది దరకాస్తు చేసుకోగా సమాచారం ఇప్పించలేదు. ఈ తప్పనిసరి పరిస్థితులలో ఫిర్యాదు అందించవాల్సి వచ్చిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని, స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు నవనీతమ్మ ఫిర్యాదు చేసింది.

## పోలీసుల తీరుపై సిపిఎం నేతలు ఆగ్రహం

సత్యవేడు, డిశంబరు 17, ప్రభాతవార్త :

శ్రీసిటీ పోలీసుల పనితీరు అధ్వానంగా మారిపోయిందని, భాదితులకు న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భాధ్యతారాహిత్యం అని సిపిఎం నేతలు దాసరి జనార్ధన్, రమేష్‌లు మండిపడ్డారు. శ్రీసిటీ పోలీస్‌ల వ్యవహార శైలి దారుణంగా ఉందని ఆదివారం వారు ఓప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా శ్రీసిటీ పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులను కూడా నిర్లక్ష్యంగా గాలికి వదిలేయడం జరిగిందన్నారు. ఇటీవల ఓమాజీ సర్పంచ్ ఏకంగా ముగ్గురు దళిత మహిళలను కులం పేరుతో దూషించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు భాదితులకు న్యాయం చేయకుండా సదరు మాజీ సర్పంచ్‌కు తెరవెనుక వత్తాసు పలకడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదన్నారు. అక్కడి డిఎస్పీ ప్రతి కేసును ఇలా నీరుగార్చి భాదితులకు మొండి చేయి చూపడం తద్వారా భారీగా ముడుపులు పుచ్చుకోవడం జరుగుతోందని ఆరోపించారు. రాచపాళ్యెంలో కూడా ఓహత్య కేసును నీరుగార్చి భాదితులకు అన్యాయం చేయడం అందరికి తెలిసిన విషయమని వారు ఆరోపించారు. ఇక్కడి డిఎస్పీ జగదీష్ నాయక్ సిఐ నుండి డిఎస్పీ పదోన్నతి వరకు ఇక్కడే పాతుకుపోవడం వల్ల అందరి బలహీనతలను ఆసరాగా చేసుకుని భాదితులకు అన్యాయం చేయడం జరుగుతోందన్నారు. మరో మూడురోజుల్లోపు కులదూషణను ఎదుర్కొని మానసినక్షోభకు గురైన దళిత మహిళలకు న్యాయం చేయకుంటే శ్రీసిటీ పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## గోశాలను ఆకస్మిక తనిఖీ: చలి తీవ్రత అధికంగా ఉంది

చర్యలు తీసుకోండి: ఛైర్మెన్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంచే భరద్వాజ తీర్థంలో నిర్వహిస్తున్న గోశాలను ఆదివారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఇక్కడ నోరులేని జీవాలకు చలి తీవ్రత అధికంగా ఉందని వాటికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించారు. గోవులకు దాణ, గోశాలలో ఆహారం అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి పరిస్థితిని ఆలయ ఇఓ కె,యస్ రామారావుకు రాత మూలకంగా ఫిర్యాదు చేసారు. మహాశివరాత్రి వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి పుట్టిన దూడలు చలి తీవ్రతను తట్టుకునేటట్టు లేదని కాబట్టి ప్రత్యేక షెడ్డును నిర్మించాలని ఇఓను కోరారు. అలాగే ఈ సీజన్‌లో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే తిరుపతి నుంచి పశువైద్యాధికారులను రప్పించి పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు గోశాలలో పని చేసే సిబ్బందికి ఏ ఏ వ్యాక్సిన్‌లు వేయాలనే అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమాల్లో పశువైద్యులు డాక్టర్ శ్రీకాంత్, గోశాల ఇన్‌చార్జి సురేష్‌రెడ్డి ఆలయ సిబ్బంది సుదర్శనరెడ్డి, పి.కామేశ్వరరావు తదితరులున్నారు.

## అన్నదానం ఆత్మసంతృప్తినిస్తుంది

శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి తేరువీధిలో ఆదివారం పాటల పాటి జ్యోతి సంస్మర్ణార్థం అన్నదానం జరిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ పని చేసే వాసు సతీమణి జ్యోతి 14వ వర్థంతి సందర్భంగా తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయం ఎదురుగా అన్నదానం ఏర్పాటు చేసారు. వందలాది నిరుపేదలకు అన్నదానం జరిపారు. ఆమె జ్ఞాపకార్థం స్టీల్ బాక్సులను అందించారు. ఆమె ఈ లోకం విడిచి వెళ్ళి 14 సంవత్సరాలైనా ఆమె జ్ఞాపకాల్లో నేటికి వర్థంతి సందర్భంగా అన్నదానం వస్త్రదానం నిర్వహిస్తున్నారు. ఆమె కుటుంబసభ్యులు వాసు, మానస, బాలాజి, రమ్య తదితరులు కార్యక్రమాలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూజలు జరిపి నివాళులర్పించారు.

## ఏనుగులగుంట నిరుపేదలకు టార్పాలిన్ పట్టలు సరఫరా

శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని 4వ వార్డులో ఆదివారం మాజీ కౌన్సిలర్ వైకాపా నాయకుడు మిద్దెల హరి ఏనుగుల గుంట నిరుపేదలకు టార్పాలియన్ పట్టలను అందించారు. ఇటీవల మిచాంగ్ తుఫానుతో ఏనుగుల గుంటలో నివాసముంటున్న నిరుపేదల గుడిసెలు వాలిపోయాయి. మళ్ళీ తుఫాను హెచ్చరికలు రావటంతో ఈ ప్రాంతాన్ని గతంలో కౌన్సిలర్‌గా పని చేసిన మిద్దెల హరి సహాయ కార్యక్రమాలను అందించారు. ఎంతో కాలంగా నిరుపేదలు ఇక్కడ రోడ్డు పక్కన గుడిసెలు నిర్మించుకొని జీవనం గడుపుతున్నారు. తుఫాను కారణంగా పూరి గుడిసెలు దెబ్బతిన్నాయి. ఈసమస్యను గుర్తించిన మిద్దెల హరి మానవతా ధృక్పధంతో నిరుపేదలకు ఆదుకున్నారు.

ఈకార్యక్రమాల్లో బాల, వెంకటేష్, దావాల గిరి, చెన్నయ్య, గాంధీ, విజయమ్మ, వెంకటేష్, శివా తదితరులు పాల్గొన్నారు.

## వాలిబాల్ కిట్లు పంపిణి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని క్రీడాకారులకు పలువురు వైకాపా నాయకులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం 28వ వార్డుకు చెందిన వాలిబాల్ క్రీడాకారులకు వైయస్ఆర్‌సిపి యువత అధ్యక్షుడు తలపా దామోదదర్‌రెడ్డి వాలిబాల్ కిట్‌ను అందించారు. బృందమ్మకాలనీకి చెందిన యువకులు వాలిబాల్ క్రీడల్లో రాణిస్తున్నారు. వారి శ్రద్ధను గుర్తించిన దామోదర్‌రెడ్డి వారికి వాలిబాల్ కిట్‌ను అందించారు.

## తుఫాను బాధితులకు బియ్యం పంపిణీ

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), డిసెంబర్ 17 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని కోబాక గ్రామ పంచాయతీలోని ఎరుకలమిట్ట ఎస్టీ కాలనీలో తుఫాను బాధితులకు ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల ఇన్‌ఛార్జి గున్నేరికిషోర్‌రెడ్డి ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న ఐదు కుటుంబాలకు రూ.10వేల ఆర్థికసాయం, ఒక్కొక్క కుటుంబానికి 25కిలోల బియ్యం, నూనెను పంపిణీచేశారు. కార్యక్రమంలో విఆర్ఓ వెంకటరమణ, వైఎస్ఆర్‌సిపి చెంగల్‌రాయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ ద్రౌపదీదేవి ఆలయంలో తిరుప్పావై ప్రవచనములు

పుత్తూరురూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఈ నెల 17 నుంచి జనవరి 14 తేదీ వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవాచకులు శ్రీ గోవిందస్వామి వారిచే ఈ ప్రవచనాలు ప్రారంభమయ్యాయి. అలాగే ఆలయంలో ప్రతి రోజు వేకువ జామున నుంచే అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బజారు వీధిలో వెలసిన శ్రీ పిడికిలి గంగమ్మతల్లికి పాలాభిషేకం ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గంగజాతర కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, పాలక మండలి సభ్యులు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. గ్రామదేవత ఆరేటమ్మ ఆలయంలో ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ తరుణ గణపతి ఆలయం రామలింగేశ్వర స్వామి రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయం మండల పరిధిలోని ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించనున్నారు.

## విద్యానగర్‌లో విఘ్నేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

పుత్తూరురూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త:

పుత్తూరు బైపాస్ రోడ్డు వద్ద ఉన్న విద్యానగర్‌లో నూతనంగా నిర్మించబడిన శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవానికి పలమనేరు నుంచి సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఆలూరు బాలాజీ, తిరుపతి డా. ప్రసన్నరవి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఆత్మజ్ఞాన సందేశాన్ని వివరిస్తూ ఆరోగ్యంగా జీవించడానికి ధ్యానం మానసిక ఆరోగ్యానికి ధ్యానమార్గం, అద్భుతంగా పని చేస్తుందని వివరించారు. పిరమిడ్‌ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆత్మ జ్ఞానాన్ని పొందాలని స్థానికంగా నిర్మించబడిన కార్యకర్తలు గంగయ్యనాయుడు, కమిటీ సభ్యులు చెంగల్‌రాజు, ఆలయ కమిటీ మెంబర్లు పిలుపునిచ్చారు.

## ప్రజాసేవ పార్టీకి ఒక ఛాన్స్ ఇవ్వండి

- ప్రజాసేవ పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షుడు బాబు

పిచ్చాటూరు, డిసెంబరు 17 ప్రభాతవార్త:



ప్రజాసేవ పార్టీకి ఒక ఛాన్స్ ఇవ్వండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజాసేవ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు బి.బాబు తెలిపారు. పిచ్చాటూరు మండలంలో ప్రజాసేవ పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ పార్టీకి ఒక అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. మా పార్టీ ముఖ్య ఉద్దేశం పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడడమే మా యొక్క ఉద్దేశమన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఎక్కడైనా అన్యాయాలు జరిగితే వారికి అండగా నిలబడి వారికి న్యాయం జరిగే విధంగా పోరాడదామన్నారు. సమావేశంలో తిరుపతి జిల్లా బీసీ అధ్యక్షుడు వేలురెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు డెక్లస్, పిచ్చాటూరు మండల అధ్యక్షుడు తిరుమల, ఆర్ముగం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన యువనేత సుమన్‌కుమార్

నారాయణవనం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



రాష్ట్ర భూగర్భ, గనులు, అటవీశాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ ఆదివారం తిరుపతిలోని ఆయన స్వగ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డిని దుశ్శాలువతో సత్కరించిన తర్వాత నియోజకర్గ అభివృద్ధి, తాజా రాజకీయ అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జరిగిన అభివృద్ధి పనులకు సంబందించి పెండింగ్ బిల్లుల మంజూరు కోసం వినవించుకున్నారు.

## సాధు విగ్రహానికి పుష్పాంజలి

తిరుపతి,డిసెంబర్ 17ప్రభాతవార్త:



శాసనాలద్వారా తిరుమల ఆలయ చరిత్రను వైభవాన్ని చాటిన సాధు సుబ్రమణ్యశాస్త్రి మహానాయుడుని కొనియాడారు. సాధు జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతిలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకుడు సొరకాయల కృష్ణారెడ్డి, టిటిడి సిఎఓ శేషశైలేంద్ర, శాస్త్రి కుమార్తె గిరిజ, న్యాయమూర్తి శ్రీమూర్తి, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గోన్నారు.

## సామాన్యుడి శంఖారావం నినాదంతో ప్రజలకు మరింత చేరువ

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుగట్టు నగేష్ పిలుపు

వరదయ్యపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



సామాన్యుడి శంఖారావం నినాదంతో ప్రజలకు మరింత చేరువ అవుతామని ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నీరుగట్టు నగేష్ పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కమిటీ సమావేశం మండల కన్వీనర్ సందింటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ నూతన కన్వీనర్ ఎం. నందినిని కార్యకర్తలకు పరిచయం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆరవింద్ కేజ్రివాల్ స్ఫూర్తితో సామాన్యులు కూడా చట్టసభల్లోకి వెళ్ళడానికి మనకున్న ఏకైక ఆయుధం మన అవినీతి రహిత సిద్ధాంతమని అన్నారు. దాని కోసం సత్యవేడు నియోజకవర్గం నందు సామాన్యుడి శంఖారావం పేరుతో ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం కోసం నియోజకవర్గంలో కార్యకర్తలు అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ ఎం. నందిని మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో మార్పు కోరుకునే సామాన్యులు, విద్యావంతులు, యువకులు, మహిళలు, శ్రామికులు ప్రతి ఒక్కరూ పార్టీలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. వరదయ్యపాలెం మండల కన్వీనర్ సందింటి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మహిళా కన్వీనర్ బొప్పన పార్వతి, సూర్య, గిరీష్, సందింటి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## అసలైన వరద బాధితులకు అన్యాయం

వరదయ్యపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

వరదయ్యపాలెం మండలం ఆంబూరు పంచాయితీ నందు తుఫాను ప్రభావం వల్ల సర్వ కోల్పోయిన వరద బాధితులకు ప్రభుత్వం అందజేయనున్న ఆర్థిక సహాయం నమోదు కార్యక్రమం పలు అనుమానాలు తావిస్తోంది. వరద బాధితులకు సర్వే అంతా అయోమయంగా మారింది. తుఫాన్ వరదల వల్ల అంబూరు పంట పొలాలు ఇళ్ళు మునిగిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి 152 మంది నమోదు చేసిన సచివాలయ సిబ్బంది ఆర్థిక సహాయం మాత్రం 28 మంది రైతులకు ఆర్థిక సహాయం అందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉన్న కొంతమంది రైతుల వారి పేర్లు మాత్రమే సర్వేలో ప్రధానంగా నమోదు చేయడంపై నిజమైన వరద బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారి విఆర్ఓ భూపతి తమకు సానుకూలంగా ఉన్న వారి పేర్లు మాత్రమే సర్వే లిస్టులో నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని బాధితులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా అడిగిన వారి మీద విఆర్ఓ దురుసు ప్రవర్తన చాలా బాధ కలిగించిది సర్వం కోల్పోయిన వరద బాధితులకు అధికారులు నిర్వహించిన సర్వే మరింత బాధను కలిగిస్తోంది. 28 మంది రైతులే వరద బాధితులంటూ అధికారులు చెప్పడం నిజమైన వరద బాధితులను మరింత ఆగ్రహానికి గురి చేస్తోంది. వరదయ్యపాలెం మండలం, పరిధిలోని ఆంబూరు గ్రామం వరద ముంపుకు గురైంది. ఈ క్రమంలో క్షేత్ర స్థాయిలో, అధికారులు సైతం వారే నిజమైన వరద బాధితులుగా గుర్తిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇంత జరుగుతన్న ఎమ్మార్వో గ్రామాలలో పర్యటించకపోవడం కారణంగా పలు అనుమానాలకు దారితీస్తుంది. దీని మీద పై అధికారిలు దృష్టి పెట్టి నిజమైన వరదబాధితులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఫీజు వెయ్యాలంటే ప్రాణం పోయినట్లే!

## రైతుకు ట్రాన్స్‌కో ప్రమాద ఘంటికలు

పాలసముద్రం, డిసెంబర్ 17 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం దిగువ వనదుర్గాపురం పంచాయతీ పరిధిలోని ఓ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు వెయ్యాలంటే రైతుల ప్రాణం పోయినట్లే అనిపిస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అడవిలా చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి వుండటం, ట్రాన్స్‌ఫార్మర్‌పై సైతం మొక్కల తీగలు వెళ్ళి వుండటం, ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరికి వెళ్ళడానికి సరైన దారి లేకపోవడం, ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్‌కు కీలకమైన బ్లేడ్ ఏర్పాటు చేయకపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. రైతులు పంట పొలాల్లో పని చేస్తున్నట్లు వున్న ట్లుగా వుండి లైన్ ట్రిప్ అయితే స్థానికంగా వున్న రైతులే ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్ళి ఆన్ చేయడం పరిపాటి. లైన్ ట్రిప్ అయిన సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయడానికి లైన్‌మెన్, హెల్పర్లు ఎవ్వరు స్థానికంగా అందుబాటులో వుండకపోవడంతో దీర్ఘకాలికంగా రైతులే ట్రాన్స్‌ఫార్మర్ ఆన్, ఆఫ్ పనులు చేసుకొంటుంటారు. దిగువ వనదుర్గాపురం పరిధిలో ట్రాన్స్ ఫార్మర్‌తో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పలుమార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి ఫలితం లేకపోతుంది. రైతులు ఈ సమస్యను ఇప్పటికే ట్రాన్స్‌కో ఎఇ, స్థానిక లైన్‌మెన్, హెల్పర్ల దృష్టికి తీసుకెళ్ళినా ఇప్పటి వరకు వారు అటువైపు ముఖం చూడని పరిస్థితి నెలకొంది. ఇక్కడి ట్రాన్స్‌ఫార్మర్ పరిస్థితిని సబ్ డివిజన్, డివిజన్ స్థాయి అధికారులు ఎవరైనా పట్టించుకొని ఇక్కడి రైతుల బాధలను తీర్చాల్సిన అవసరం ఎంతైనా వుంది. ట్రాన్స్‌కో అధికారులు దిగువ వనదుర్గాపురం పంచాయతీలో ప్రస్తుతం వున్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదా ప్రస్తుతం వున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు నిర్వహించి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆఫ్ బటన్ ఏర్పాటు చేయడం చేస్తే ఇక్కడి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం వుంది. అలాగే మండలంలో పలుచోట్ల వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు ఇదే సమస్య నెలకొని వుండటంతో పరిశీలించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



రైతుకు కన్నీటి కష్టాలు తెప్పిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

# పంట కాలువలో యువతి మృతదేహం

# సహజ మరణమా? హత్యా?!

శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం తొండమనాడు రోడ్డులోని అమ్మపాళెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న చుక్కల నిడిగల్లు పంట కాలువలో ఆదివారం ఓ 25 సంవత్సరాల యువతి మృతదేహాన్ని ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు గుర్తించారు. బహుశా ఆమెను ఎవరో హతమార్చి ఇక్కడ పడేశారని భావిస్తున్నారు. శవాన్ని కాలువలో పడేసి పైన గోతాలు, చెత్త, టెంకాయమట్టలు కప్పారు. దాంతో ఇక్కడ వ్యవసాయం చేసే వారు ఏదో జంతువు చనిపోయి ఉంటుందని భావించారు. కానీ అక్కడ ఓ మహిళ శవం ఉండటంతో ఉలిక్కి పడ్డారు. సమాచారం అందుకున్న రూరల్‌సిఐ అజయ్‌కుమార్ వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి సంబంధించి చుట్టుపక్కల గ్రామాల్లో విచారించారు. మృతురాలి వయస్సు పోలీసులు అందించిన సమాచారం మేరకు 25 సంవత్సరాలు ఉండవచ్చునని భావిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళది కాదు కాబట్టి బహుశా బయటి ప్రాంతానికి చెందిన ఆమెగా పోలీసులు అనుమా నిస్తున్నారు. ఆమె నీలిరంగు టాప్ రెడ్ కలర్‌లెగ్గింగ్ ధరించి ఉందని వివరించారు. చేతిపై ట్యాటూ మ్యూజిక్ సింబల్ ఉంది. బహుశా ఆమె సంగీత ప్రియురాలు కావచ్చునని భావిస్తున్నారు.



### పోలీసుల విచారణ:

శ్రీకాళహస్తి మండలంలోని చుక్కల నిడిగల్లు పంట కాలువలో పోలీసులు గుర్తించిన శవానికి సంబంధించి విచారణ చేపట్టారు. చుట్టుపక్కల యువతి కాదు కాబట్టి ఎవరో ఏ కారణాల చేతనో ఆమెను హతమార్చి ఇక్కడ తెచ్చి పడేసి ఉండవచ్చునని భావిస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టంను శ్రీకాళహస్తిలోని ఏరియాఆసుపత్రిలో నిర్వహించిన పోలీసులు ఆమె వివాహిత అని నిర్ధారించారు. మరి మారుమూల పంట కాలువలో పడేసారంటే ఈ ప్రాంతాలకు సంబంధించిన అవగాహన కల్గిన వారే అయి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. మరి వారి విచారణలో గుర్తుతెలియని మహిళ ది ఏ ప్రాంతం అనేది తేల్చాల్సి ఉంది.

## వైభవంగా ధనుర్మాస పూజలు

వాకాడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని ఆదివారం శ్రీ పట్టాభిరామాలయంలో ధనుర్మాసం సందర్భంగా విశేష పూజలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. స్వామి వారికి బిందెతీర్థం, ప్రభాత కాలార్చన, విశేష సాలగ్రామ అభిషేకములు, స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు అనంతరం మంత్రపుష్పంతో పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు ప్రారంభించారు. పూజా కార్యక్రమాలకు తొలిరోజు ఉభయకర్తలుగా వాకాడు సొసైటి చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుండి జనవరి 14వ తేదీ భోగి పండుగ వరకు ధనుర్మాసం విశేషంగా అర్చనలు జరుగుతాయని, విష్ణుమూర్తికి పరమ పవిత్రంగా భావించే ధనుర్మాసంలో స్వామి వారిని ధర్శించుకున్నా, అర్చనలు, స్వామి వారి కరుణాకటాక్ష వీక్షణాలు పొందుతారని తెలిపారు.

## గణనాధునికి వెండి తట్ట విరాళం

కాణిపాకం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారికి ఓ భక్తుడు ఆదివారం వెండి తట్టను విరాళంగా అందజేశారు. బెంగుళూరుకు చెందిన సుబ్బారెడ్డి అనే భక్తుడు సుమారు 75 వేల రూపాయల విలువగల కిలో వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన తట్టను ఆలయానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబసభ్యులతో కలిసి తట్టను ఆలయ సూపరెండెంట్ శ్రీధర్ బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విఘ్నేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మించి రూ.7 లక్షలతో పరారీ

చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

ఇంటి ముందర వున్న షాపులో అద్దెకు వుండి ఇంటి యాజమాని నుండి నమ్మకంగా 7 లక్షల రూపాయలు అప్పు తీసుకొని ఆపై షాపు నుండి అప్పు తీసుకొన్న వ్యక్తి ఉడాయించిన సంఘటన చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. ఈ మేరకు వన్‌టౌన్ ఎస్ఐ మల్లికార్జున్ వెల్లడించిన వివరాల మేరకు మిట్టూరు రెడ్‌క్రాస్ వీధిలో సప్తగిరి గ్రామీణ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన రఘుపతినాయుడు వున్నాడు. ఇతని ఇంటి ఆవరణలో ఒక దుకాణం వుండటంతో తమిళనాడు తిరపత్తూరు పచ్చూరుకు చెదిన శ్రీనివాసన్ అనే వ్యక్తి దుకాణం తనకు అద్దెకు ఇవ్వాలని బేకరీ నిర్వహించుకొంటానని చెప్పి నెలకు అద్దె 5,500 రూపాయలు ఇవ్వడానికి అంగీకరించాడు. ఆపై నమ్మకంగా వుండటంతో శ్రీనివాసన్ ఇంటి యాజమాని వద్ద తనకు 7 లక్షల రూపాయలు అప్పుగా ఇవ్వాలని తాను వడ్డీతో తిరిగి చెల్లిస్తానని చెప్పి తీసుకొన్నాడు. సెప్టెంబర్ నెలలో దీపావళి పండుగ సందర్భంగా తాను, తన కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్ళి వస్తామని చెప్పి వెళ్ళిన వ్యక్తులు మళ్ళీ రాలేదని ఈ మేరకు తాను మోసపోయానని గ్రహించి ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున్ తెలిపారు.

## రాష్ట్ర వాణిజ్య సహాయ కార్యదర్శిగా మంజునాథ్


చౌడేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

వైకాపా రాష్ట్ర వాణిజ్య విభాగ సహాయ కార్యదర్శిగా చౌడేపల్లికి చెందిన గ్రంధెం మంజునాథ్ నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో ఉత్తర్వులందుకొన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, సహకరించిన వైకాపా రాష్ట్ర విభాగ అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, కాణిపాకం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు మువ్వల నరసింహులుశెట్టిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గల ఆర్యవైశ్యులను కలుపుకొని వైకాపా బలోపేతానికి కృషి చేస్తానని గ్రంధెం మంజునాథ్ తెలిపారు.



## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:




కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు నెల్లూరుకు చెందిన కోదండరామిరెడ్డి అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో ధనుర్మాస గంట ప్రారంభం

నారాయణవనం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనంలో ప్రసిద్ది చెందిన టిటిడి అనుబంధ ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ఆదివారం ఉదయం ధనుర్మాస పూజలు ప్రారంభమైనది. ఇకపై ప్రతిరోజు ఉదయం 6నుంచి7గంటల వరకు సర్వదర్శనం వుటుందని ఆలయ అధికారి నాగరాజు తెలిపారు. అలాగే ఉదయం 9-11, మధ్యాహ్నం 12-5.30 గంటల వరకు సర్వదర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. శుక్రవారం మాత్రం 10.30-5.30 వరకు సర్వదర్శనం వుంటుంద న్నారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవలకు బదులు తిరుప్పావై ప్రవచనం జరుగుతుందన్నారు. ఆలయంలో ఈనెల 23న వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, కొత్త సంవత్సరం ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో భారీకేడ్లతో పాటు క్యూలైన్ కూడా ఏర్పాటు చేస్తున్నారు.



# నల్లపరెడ్ల స్ఫూర్తితో రాజకీయాల్లో ఎదిగా

## - కోట నుంచి ఎవరు వచ్చినా పనిచేసి పెడతా
## - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

కోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి మేనల్లుడు, తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదివారం తొలిసారి కోటకు విచ్చేశారు. ఆయనకు నల్లపరెడ్డి అభిమానులు ఘనస్వాగతం పలికారు. బైపాస్ రోడ్డు నుంచి కోట మండలంలోకి వెంకన్నపాలెం, కోట కూడలిలో ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు. కోటమ్మ గుడిలో వేదపండితులు మంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను నల్లపరెడ్ల సహకారంతో, వారి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి ప్రవేశించానని తెలిపారు. కోట నుంచి ఎవరు వచ్చినా తాను పనిచేసి పెడతానని, వారి సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు. దివంగత నేతలు, తన తాతలు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి, నల్లపరెడ్డి సుబ్బారెడ్డిలు నేర్పిన రాజకీయాలతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డిల అడుగుజాడల్లో పేదలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తాను చిన్నప్పుడు కోట ప్రాంతంలోని అన్ని వీధుల్లో ఆడుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలను పరిచయం చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు రామలింగారెడ్డి, యరటపల్లి జానకిరామ్‌రెడ్డి, కెవిఎస్ఆర్ సేవా సంస్థ చైర్మెన్ మంగపురంరమేష్‌బాబు, షిరిడి సాయి సేవా సమితి చైర్మన్ అల్లం రమణయ్య, పెళ్లూరు కోటేశ్వరరెడ్డి ఉన్నారు, యువ నాయకుడు వకా విజయభాస్కర్, వంశీకృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, మరెందరో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు కోటమ్మ గుడిలో నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆయనను కలిశారు. ఆయన రాకతో కోట వీధులన్నీ క్రిక్కిరిశాయి. అడుగడుగునా ఆయనకు ఘనస్వాగతం లభించింది. అంతక ముందు దివంగత నేతలు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నల్లపరెడ్డిగోపాల్ రెడ్డిల విగ్రహాలకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పూలమాలలు వేశారు.



## భగవద్గీత కంఠస్థం పోటీలకు విశేషస్పందన



తిరుపతి, డిసెంబర్ 17ప్రభాతవార్త:

హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వ ర్యంలో గీతాజయంతి పురస్కరిం చుకుని అన్నమాచార్య కళామందిరం లో ఆదివారం భగవద్గీత కంఠస్థం పో టీలు జరిగాయి. 700శ్లోకాలు కంఠస్థం వచ్చిన తిరుపతి జిల్లాకు చెందిన విద్యా ర్థుల నుండి విశేష స్పందన లభిం చింది. విజేతలకు 23వతేదీ గీతా జయంతినబహుమతిప్రదానం చేస్తారు.

## అయోధ్యకు బాలరాముని విగ్రహం

తిరుపతి, డిసెంబర్ 17ప్రభాతవార్త:

అయోధ్యలో నూతనంగా నిర్మాణమవుతున్న రామాల యంకు అవసరమైన బాల రాముని విగ్రహం తిరుపతి నుండి చేర్చడానికి ఏకవీర ఫౌండేషన్, దానధర్మ ఛారిటుల్ ట్రస్ట్ ప్రతాప్ స్వామి తన వంతుగా యాత్ర ప్రారంభించారు. బాల రాముని విగ్రహాన్ని 15రోజుల్లో ప్రత్యేక వాహనంలో ఆయోధ్యకు చేర్చుతామని తెలిపారు. ఆదివారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈ బాలరాముని విగ్రహానికి ప్రతాప్‌స్వామి, బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, చంగారెడ్డి, కల్యాణి, కెఎన్ రాజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాన్ని అయోధ్య ఆలయ ప్రాంగణంలో ఒకవైపు అధిష్టించనున్నామన్నారు.



## సిపిఎస్ రద్దుచేసిన తెలంగాణా సిఎం రేవంత్‌కు పాలాభిషేకం

తిరుపతి, డిసెంబర్ 17ప్రభాతవార్త:

తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని తిరుపతి జిల్లా రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల నాయకులు స్వాగతించారు. రేవంత్ చిత్రపటానికి ఆదివారం ఉదయం ఎస్వీ విశ్వవిద్యాలయం వద్ద సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు చీర్లకిరణ్, వంకీపురం పవన్, రేఖా, హేమంత్, శ్రీహరి, యుగంధర్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, రవికుమార్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాలాభిషేకం చేశారు. మన రాష్ట్రంలోనూ సిఎం జగన్ పాతపెన్షన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.



## బిజెపి జిల్లా అధికారప్రతినిధిగా పొనగంటి భాస్కర్

తిరుపతి, డిసెంబర్17ప్రభాతవార్త:

బిజెపి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధిగా పొనగంటిభాస్కర్ నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు తిరుపతి జిల్లాలో పార్టీని బలోపేతం చేసుకోవడంలో భాగంగా పార్టీలో సీనియర్ నేతగా ఉన్న భాస్కర్‌కు అవకాశం కల్పించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర అధికారప్రతినిధులు భానుప్రకాశ్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 1982వ సంవత్సరంలో ఆర్ఎస్ఎస్, ఏవిబిపిలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఇతను 1989నుండి బిజెపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నాడు. గతంలో పార్టీలో పలు హోదాల్లో పనిచేసిన అనుభవం ఉంది.



## అంగన్‌వాడీల మానవహారం



చిత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

సమస్యల పరిష్కారం కోసం గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు చిత్తూరు కట్టమంచి చెరువు వివేకానంద స్వామి విగ్రహం ఎదుట మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా వుండి పాదయాత్ర చేస్తున్న సమయంలో తాను అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తానని, తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న వేతనం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ చెల్లిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా పట్టించుకోవాలని ధ్వజమెత్తారు. మళ్ళీ ఎన్నికలు వస్తుండటంతో రైతులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలను మోసం చేయడానికి జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీలకు నెలకు 26 వేలు జీతం, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని, గ్రాడ్యువిటీ, ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్ నాయకులు ప్రభావతి, సుజని, అరుణ, బుజ్జి, రమాదేవి, నాయకులు దాసరి చంద్ర, రమాదేవి, బాలాజీరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్‌చే భారీ ఎత్తున అన్నదానం

## - ఘనంగా జన్మదిన వేడుకలు.. హెలికాప్టర్ ద్వారా పూలవర్షం !!

కుప్పం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు, కుప్పం రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ జన్మదిన వేడుకలను కుప్పంలో కౌన్సిలర్లు మణి, ఇళయరాజాల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్ స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ గుడి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 600కిలోల భారీ కేక్‌ను ఆయన కట్ చేసి అభిమానులకు పంచారు. బెంగళూరు నుంచి వచ్చిన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్‌పై పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో రెస్కో ఛైర్మన్‌ను సత్కరించారు. ~ కార్యక్రమాల్లో చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప, ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, మున్సిపల్ రెండో వైస్‌ఛైర్మన్ హాఫీజ్, తమిళనాడు వైఎస్ జగన్ ట్రస్ట్ ఛైర్మన్ డా॥ హాజీ ఖతీబ్, మండల కన్వీనర్లు హెచ్ఎం మురుగేష్, బాబురెడ్డి, ఎండి సుబ్రమణ్యం, ఎడిఇ ప్రభాకర్, జెఎఓ కృష్ణమూర్తి, రెస్కో అధికారులు, నాలుగు మండలాల నేతలు, అభిమానులు హాజరయ్యారు.



# రిటైర్డు ఉద్యోగులకు బోత్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తాం

## డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి టౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రిటైర్డు ఉద్యోగులకు బోత్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తామని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం తిరుపతిలో జరిగిన అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన తల్లదండ్రులను బిడ్డలు ఎంత గౌరవంగా చూసుకోవాలన్నారు. సాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. మంచి చేస్తే ఎవరికైనా ఈ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తన ఆసుపత్రికి వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా తన తల్లిదండ్రులను గౌరవించినట్టు గౌరవిస్తానని తెలిపారు. ఒక డాక్టర్‌గా ప్రస్తుతానికి ఈ ఉచిత వైద్య సేవ మాత్రమే చేయగలనని, రాజకీయంగా తనకు అండగా నిలిస్తే అధికారంలోకి వచ్చాక తప్పకుండా రిటైర్డు ఉద్యోగులకు ఏం చేయాలో అప్పుడు చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకర్, సహా అధ్యక్షులు సురేష్ బాబు, వెంకటరమణ, కార్యదర్శి వెంకటేశం శెట్టి, టిడిపి నాయకులు ఊక విజయ్ కుమార్, అర్కట్ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఖజానా అధికారి లక్ష్మికార్ రెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దివాకర్, జయరామానాయుడు, బాలసుబ్రమణ్యం, సిద్దయ్య జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆనంద్, నగర కమిటీ నాయకులు పార్ధు, కిరణ్ కుమార్, మనోజ్ కుమార్, గౌస్ భాషా, సీనియర్ నాయకుడు చందు, జనసైనికులు మోహిత్, ఇంద్ర తదితర పెద్దలు పాల్గొన్నారు.

